దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, జూలై 4 : ఎన్ఏసీ బెల్లంపల్లి సెంటర్ కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లిష్ స్కిల్స్ నేర్పించుటకు ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేయటుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్ఏసీ ఏడీ నాగేంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్, కంప్యూటర్ ట్రైనింగ్ తీసుకొని సర్టిఫికెట్ ఉన్న మంచిర్యాల జిల్లా యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నెల రూ.15వేలు వేతనం ఇవ్వబడుతుందన్నారు. ఇతర వివరాలకు 8328622455 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాంసి(ఎదులాపురం), జూలై 4: ఆదిలాబాద్‌లోని తిర్పెల్లి పాత జాతీయ రహదారి వద్ద టూ టౌన్ సీఐ అశోక్ కుమార్, ఐడీ పార్టీ నరేశ్, క్రాంతి గురువారం వాహనాల తనిఖీ చేశారు. చిలుకూరి లక్ష్మినగర్‌కు చెందిన షేక్ అద్నాన్ తన ఆటోలో మూడు క్వింటాళ్ల 80 కిలోల పీడీఎఫ్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌర సరఫరా శాఖకు అప్పగించి ఆటోను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

పల్లీల దొంగల అరెస్ట్

తాంసి(ఎదులాపురం), జూలై 4 : ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లీలను దొంగతనం చేసిన దొంగలను ఐడీ పార్టీ పోలీసులు పట్టుకున్నారు. ఓ గోదాములో నిల్వ ఉంచిన 10 క్వింటాల పల్లీలను దొంగలించిన సయ్యద్ జావిద్, షేక్ జావిద్, సయ్యద్ ఇర్ఫాన్‌ను అరెస్ట్ చేయగా తబ్రేజ్ పరారీలో ఉన్నట్లు టూ టౌన్ సీఐ అశోక్ తెలిపారు. మూడు క్వింటాళ్ల పల్లీలను రెండు నీటి మోటర్ పంపులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడిలో ఐడీ పార్టీ పోలీసులు రమేశ్, క్రాంతికుమార్, నరేశ్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, నరేందర్ పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ

బోథ్, జూలై 4: మండల కేంద్రంలోని కేబీబీవీని మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలతో పాటు నిల్వ ఉంచిన ఆహార ధాన్యాలను విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో రమేశ్, ఎస్ఓ వలిత ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తలమడుగు, జూలై 4: భరంపూర్ గ్రామానికి చెందిన కోటవోయిన లక్ష్మన్న ఇటీవల మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను లక్ష్మన్నతో చదువుకున్న పదో తరగతి మిత్రులు పరామర్శించి రూ.21 వేలు ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితుని మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

బోథ్, జూలై 4 : తమకు పంట పొలాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని పట్నాపూర్ గ్రామ ఆదివాసీ రైతులు గురువారం ఉట్నూర్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తాను కలిసి వినతిపత్రం ఇచ్చారు. దీనికి ఐటీడీఏ పీవో సానుకూలంగా స్పందించి తప్పకుండా న్యాయం జరిగేల చూస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ న్యాయవాది పంద్రం శంకర్, సిడాం రాంపల్కు, కుమ్రం కిషన్, ఆత్రం నాగోరావ్, భీంరావ్, పొల్లు మారన్న, తొడసం కృష్ణసాయి ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఖానాపూర్, జూలై 4: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ వంశీమాధవ్ అన్నారు. గురువారం ప్రభుత్వ దవాఖానలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కురుస్తున్న వర్షాల కారణంగా బోరు బావుల్లో కొత్తగా వచ్చిన నీటిని తాగరాదని సూచించారు. పారిశుధ్యంపై పరిసర ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేస్తే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, మెదడువాపు, డెంగీలాంటి విషజ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని వివరించారు. కొత్త నీరు వచ్చిన బోరు బావుల్లో క్లోరినేషన్ చేసుకోవాలని, మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని తెలిపారు.

పోడు భూముల రక్షణ కోసం ఉద్యమిద్దాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్
- దొడ్డి కొమురయ్యకు నివాళి

ఎదులాపురం, జూలై 4 : దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోడు భూముల రక్షణ కోసం ఉద్యమిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని సుందరయ్య భవన్‌లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మెస్రం మనోహర్ రెండవ వర్ధంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలుఆర్ మంజుల, నాయకులు స్వామి, ఆశన్న, లంక జమున, శకుంతల, సీఐటీయూ నాయకులు అగ్గిమల్ల స్వామి, పార్టీ భీంపూర్ మండల కన్వీనర్ దొనిపెల్లి స్వామి పాల్గొన్నారు.

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న నాయకులు



ఖానాపూర్: నినాదాలు చేస్తున్న కుర్మ సంఘం నాయకులు

మతం, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తుంది బీజేపీ

ఎదులాపురం, జూలై 4 : మోదీ వాగ్దానాన్ని తుంగలో తొక్కారని మతం, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య వివాదాన్ని సృష్టిస్తుందని బీజేపీ అని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకటనారాయణ అన్నారు. ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం భవనంలో సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎర్రజీ హరీశ్, మడావి గణేశ్, ఉపాధ్యక్షుడు దీప లక్ష్మి, సహాయ కార్యదర్శి దత్తు, పూజ, అజయ్, అర్జున్, శ్రీకర్, పీవైఎల్ నాయకులు మారుతి పాల్గొన్నారు.

ఖానాపూర్, జూలై 4: ఖానాపూర్‌లో నియోజకవర్గ కుర్మ సంఘం ఆధ్వర్యంలో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు అమరగొండ మల్లేశ్, ఖానాపూర్, కడెం, జన్నారం మండలాల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్, జూలై 4: ఖానాపూర్ పట్టణంతో పాటు తర్లపాడు, బావపూర్, కొత్తపేట్ గ్రామాల్లో కుర్మ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అమరగొండ మల్లేశ్ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దాసరి గొండ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగుల రాజేశ్వర్, సాయన్న, పెద్ది మల్లేశ్, బైరి మల్లేశ్, జక్కుల బీరయ్య, జంగం రమేశ్, జక్కుల భూమన్న, బైరి రాజన్న, పెద్ది రాజన్న, మేకల గంగమల్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

బోథ్: మొక్కలతో రామాలయ కమిటీ చైర్మన్ జీవీ రమణ, గ్రామస్తులు

బోథ్, జూలై 4 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సోనాల రామాలయ కమిటీ చైర్మన్ జీవీ రమణ అన్నారు. గురువారం సోనాల రామాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తానూర్, జులై 4 : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి

దిలావర్‌పూర్: మొక్కలు నాటుతున్న ఎంపీడీవో అరుణరాణి

వాటిని సంరక్షించాలని ఏపీవో గంగాధర్ సూచించారు. బెల్‌తరోడ గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోప సాయినాథ్, టీఏ రమణాగౌడ్, ఎఫ్ఏ బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం

దిలావర్‌పూర్, జూలై 4: మొక్కలను నాటుదాం పచ్చదనాన్ని పెంచుదామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అరుణరాణి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా దిలావర్‌పూర్‌లో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో అజీజ్‌ఖాన్, ఏపీవో దివ్యరెడ్డి, దిలావర్‌పూర్ ఈవో చంద్రశేఖర్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రమణ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి విద్యుత్ ఆదా.. రేపటి విద్యుత్ మిగులు

దస్తురాబాద్,జూలై 4 : నేటి విద్యుత్ ఆదా..రేపటి విద్యుత్ మిగులు అని ఖానాపూర్ ఏడీఏ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులతో, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు, రైతులకు విద్యుత్ వాడకం, విద్యుత్ ఆదాపై అవగాహన కల్పించి సూచనలు చేయాలని సూచించారు. విద్యుత్ ఆదా చేయడం ద్వారా కలిగే లాభాలను వివరించాలని సూచించారు. అలాగే విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో సబ్ ఇంజినీర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

తాంసి: మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

తాంసి, జూలై 4: మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం ఆదిలాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మండల నాయకులు తరలివెళ్లారు. మాజీ మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, రజినీకాంత్ రెడ్డి, ముచ్చ రఘు, ఆనంద్, చంద్రయ్య, మహేందర్, అశోక్ పాల్గొన్నారు.

తలమడుగు, జూలై 4: మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ తోట వెంకటేశ్ కేక్ కట్ చేసి ఒకరి నొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ప్రతినిధి కిరణ్‌కుమార్, మగ్గిడి ప్రకాశ్, తోట ప్రమోద్, చంద్రకాంత్, కంది నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు: కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

లక్ష్మణచాంద మండల ప్రత్యేకాధికారిగా మోహన్ సింగ్

లక్ష్మణచాంద, జూలై 4: మండల ప్రత్యేకాధికారిగా జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మోహన్‌సింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ

ఇంద్రవెల్లి, జూలై 4: ఇంద్రవెల్లి మండల ప్రత్యేకాధికారిగా డీఆర్డీవో సాయన్న బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో భాస్కర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూపరింటెండెంట్ వేణు, ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు

గుడిహత్నూర్ మండల ప్రత్యేకాధికారి..

గుడిహత్నూర్, జూలై 4 : గుడిహత్నూర్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా ఎస్సీడీవో సునీత బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమెకు ఎంపీడీవో అబ్దుల్‌హై, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమెను శాలువాతో సన్మానించారు.

బోథ్ మండల ప్రత్యేకాధికారి..

బోథ్, జూలై 4: బోథ్ మండల ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా సివిల్ సప్లై అధికారి టీ కిరణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనను సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీవో మహేందర్ రెడ్డి, ఏపీవో జగ్దే రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరడిగొండ మండల ప్రత్యేకాధికారి..

నేరడిగొండ, జూలై 4 : నేరడిగొండ మండల ప్రత్యేకాధికారిగా ఏడీ మైనింగ్ రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

తలమడుగు మండల ప్రత్యేకాధికారి..

తలమడుగు, జూలై 4: మండల ప్రత్యేకాధికారి టీ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది శాలుశాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

జైనథ్ మండల ప్రత్యేకాధికారి..

జైనథ్, జూలై 4 : జైనథ్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా మత్స్య శాఖాధికారి వై సాంబశివరావ్‌బాధ్యతలు స్వీకరించారు. ఆయనను మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, కార్యాలయ పర్యవేక్షకుడు ముత్యంరావ్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కుభీర్ మండల ప్రత్యేకాధికారి..

కుభీర్, జూలై 4: కుభీర్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో శ్రీనివాస్‌తో పాటు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. సూపరింటెండెంట్ నవనీత్‌కుమార్, ఎంపీవో గోవర్ధన్, ఎస్ఏ రహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తురాబాద్ మండల ప్రత్యేక అధికారి..

దస్తురాబాద్,జూలై4 : మండల ప్రత్యేక అధికారిగా డీఎస్సీడీవో రాజేశ్వర్ గౌడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్ గౌడ్‌ను ఎంపీడీవో రమేశ్‌తో పాటు అధికారులు,సిబ్బంది శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్ కుమార్, సూపరింటెండెంట్ గోపాల్ కిషన్, ఏపీవో రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు వినతి

భైంసా, జూలై 4: తమ సమస్యలు పరిష్కరించాలని నిర్మల్ జైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని, అంతేగాకుండా పెండింగ్ టోకెన్‌లను కూడా విడుదల చేయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడం వల్ల కాలేజీలను నడపలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ లక్ష్మణ్, బాలనందన్, రవి, సంజు, సాయిలు ఉన్నారు.

ఆర్థిక సాయం

భైంసాటౌన్, జూలై 4 : తిమ్మాపూర్ గ్రామంలో గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో నవీన్ తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి టీవీటీఏ యూనిట్ ఆధ్వర్యంలో రూ. 70వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు. కాగా నవీన్ కుంటాలలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో వృతి విద్యా ఉపాధ్యాయుడిగా పని చేసేవారు. టీవీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, సభ్యులు కనకం మహేశ్, శిరీష, సౌమ్య, రఘురెడ్డి, సాహిల్, ప్రశాంత్, కిశోర్, సందీప్, సౌజన్య, సాయికృష్ణ పాల్గొన్నారు.

బోథ్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

బోథ్, జూలై 4: నీట్ పరీక్షలో జరిగిన అవకతకలపై నిరసిస్తూ గురువారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు మున్సిఫ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ, అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జిచే విచారణ జరిపించాలన్నారు. నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని, ఎన్‌టీఏ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారం చేస్తున్న ఎన్‌టీఏ, ఎన్‌డీఏ ప్రభుత్వం దీనిపై మాట్లాడి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించకుండా కౌన్సెలింగ్‌కు పిలవడాన్ని పూర్తి వ్యతిరేకిస్తూ విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు ఆమెర్, వెంకటరమణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

నిర్మల్ అర్బన్, జూలై 4 : వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శివాజీ చౌక్‌లో గల నాళాలు, కల్వర్టులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని పూడికతీతను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కమిషనర్ రాజు, డీఈ సంతోష్, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

సారంగాపూర్, జూలై 4: చించోలి(బీ) గ్రామానికి చెందిన కొత్తపాటి రాజు (38) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...రాజు తరుచుగా మద్యం తాగి ఇంట్లోకి రావడంతో గొడవలు జరిగేవి. దీంతో అతని భార్య దేవిక 15 రోజులు క్రితం తల్లి గారి ఇంటికైన సోన్ మండలం పాక్‌పట్ల గ్రామానికి వెళ్లి పోయింది. అప్పటి నుంచి రాజు అతిగా మద్యం తాగుతూ ఇంట్లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో నుంచి రాజు బయటకు రాకపోవడంతో ఆయన చిన్నాన్న చిన్న లింగన్న అనుమానం వచ్చి ఇంట్లో వెళ్లి చూడగా దులానికి ఉరివేసుకున్నాడు. భార్యకు సమాచారం ఇవ్వగా గురువారం వేకుజామున ఇంటికి చేరుకుంది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేపి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉంది.

స్వర్ణ ప్రాజెక్టు సందర్శన

జనరేటర్‌ను ప్రారంభిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, జూలై 4 : మండలంలోని స్వర్ణ ప్రాజెక్టును గురువారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సందర్శించారు. ప్రాజెక్టు ఆయకట్టు, సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ.10లక్షల అంచనా వ్యయంతో మంజూరైన జెవుళి నాళా పూడికతీత పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు కెనాల్ సీసీ లైనింగ్ పనుల నిర్మాణం కోసం అధికారులు నివేదికలు తయారు చేస్తే ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. చివరి ఆయకట్టు వరకు రైతాంగానికి నీరు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టుల రూపురేఖలు మార్చేందుకు నిధులు విడుదల చేసి అభివృద్ధి చేస్తుందన్నారు. అనంతరం ప్రాజెక్టు కోసం నూతనంగా ఏర్పాటు చేసిన జనరేటర్‌ను ప్రారంభించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు విలాస్, తహసీల్దార్ శ్రీదేవి, ప్రాజెక్టు డీఈ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మికాంత్, ఏవో రాజశేఖర్‌రెడ్డి, ఎంపీవో తిరుపతిరెడ్డి, జేఈలు మధుపాల్, దేవేందర్, మిరాజొద్దీన్, నాయకులు వడ్డే రాజేందర్‌రెడ్డి, సాహెబ్‌రావు పోతన్న ఉన్నారు.

జడ్పీటీసీకి సన్మానం

సారంగాపూర్, జూలై 4 : సారంగాపూర్ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మండల నాయకులు ఆయన నివాసం నిర్మల్‌కు వెళ్లి శాలువాతో సన్మానించారు. నాయకులు దశరథ రాజేశ్వర్, ఉట్ల రాజేశ్వర్, జలీమ్, భోజాగౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

పంటలపై రైతులకు అవగాహన

భైంసాటౌన్, జూలై 4 : తిమ్మాపూర్ గ్రామంలో వ్యవసాయ పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం ముధోల్ శాస్త్రవేత్తలు సోయా, వరి, పత్తి పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సిఫారసు చేసిన మొతాదుకన్న ఎక్కువ మోతాదు మందులు వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఈ నర్సయ్య. డా. విజయ్‌కుమార్, కార్తిక్, ఏఈవో లక్ష్మి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

నార్నూర్, జూలై 4 : వ్యక్తిగత పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య విస్తరణాధికారి పవార్ రవీందర్ అన్నారు. గురువారం గాదిగూడలో శుభ్రతపై అవగాహన కల్పించారు. లార్వా పట్టిన కలుషిత నీటిని పారబోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అపరిశుభ్రత లోపించకుండా చూడాలని, సీజనల్ వ్యాధుల బారినపడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధుల బారిన పడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఇక్కడ ఏఎన్ఎం కవిత ఉన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

ఇచ్చోడ, జూలై 4 : సిరికొండ మండల ప్రత్యేకాధికారిగా ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో బాల గంగాధర్, తహసీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని కోరారు. ఇచ్చోడ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

ఇంద్రవెల్లి, జూలై 4: రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు, సూచనల కోసం ఇంద్రవెల్లి రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే అధ్యక్షతన గురువారం రైతు మహాసభ కార్యక్రమం నిర్వహించారు.రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 10 నుంచి 15 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కుమ్ర కేశవ్‌రావ్, డైరెక్టర్లు పవార్ దూద్‌రాం, మధుకర్, పీఏసీఎస్ అడిటర్ సాగిర్, ఏఈవోలు మల్లేశ్, వీర, పీఏసీఎస్ శాఖ అధికారులు ధరమ్ సింగ్, తుమ్మల సునీల్, లక్ష్మణ్, సురేవ్, రైతులు పాల్గొన్నారు.

నార్నూర్, జూలై 4 : రైతుల అభిప్రాయ సేకరణ కోసమే సమావేశాన్ని నిర్వహించామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలోరైతు భరోసాపై ప్రత్యేక మహా జన సభను గురువారం నిర్వహించారు. రైతులు తమ అభిప్రాయాలు వివరించారు. రైతు భరోసా పథకాన్ని 10ఎకరాలలోపు రైతులకు వర్తించాలని, రుణమాఫీ ప్రతి రైతుకు వర్తింప చేయాలన్నారు. అనంతరం వ్యవసాయశాఖ జిల్లా అధికారి పుల్లయ్య మాట్లాడుతూ రైతులు ఇచ్చిన సలహా, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ సురేశ్, డైరెక్టర్లు దుర్గే కాంతారావు, కేశవ్, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

ఇంద్రవెల్లి, జూలై 4: విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని (ఎఫ్ఏసీ) చైర్మన్, సీజీఆర్ఎఫ్-2 నిజామబాద్ టెక్నికల్ సభ్యుడు ఎస్ రామకృష్ణ అన్నారు. గురువారం హీరాపూర్ విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ఆపరేషన్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు ఎల్ కిషన్, ఫోర్త్ సభ్యులు రాజగౌడ్, డీఈ సుభాష్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పదవికి మాత్రమే విరమణ.. ప్రజా సేవక